

మంత్రి 'ఆనం'ను కలిసిన ఎన్‌జిఒ అసోసియేషన్ నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని ఎపిఎన్‌జిఒస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులు నంది మండలం ఆంజనేయ వర్మ,ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజు రామకష్ణ తదతరులు పాల్గొన్నారు.

మంత్రి ఆనంను కలిసిన ఎన్‌జిఒ అసోసియేషన్ నాయకులు

సార్ మాటేనా.. మనీ ఇస్తారా..!

నెల్లూరు జిల్లాకు గుండెకాయలాంటి సోమశిల ప్రాజెక్టు గత కొద్ది రోజులుగా నిర్లక్ష్యానికి గురవుతోంది. గతంలో కేంద్ర నిపుణుల కమిటీ ప్రాజెక్టును సందర్శించి పలు సూచనలు చేసింది. అది ఎప్పుడో బుట్టదాఖలైంది. కొద్ది రోజులగా ప్రాజెక్టుకు సంబంధించి ఆఫ్రాన్ దెబ్బతిని మరింత శిథిలమైంది. గత వైసిపి ప్రభుత్వం దీని మరమత్తుల కోసం ముందుకొచ్చింది. పనిచేసిన కాంట్రాక్టర్‌కు బిల్లులు ఇవ్వకపోవడంతో మధ్యలోనే వెళ్లిపోయారు. ప్రసుత్త ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరుచేసి పనులు చేస్తేనే ప్రాజెక్టు బలంగా ఉంటుందని నిపుణలు చెబుతున్నారు. నేడు రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జిల్లాకు రానున్నారు. నిధులిస్తారా? మాటలుచెబుతారా ? అని జిల్లాప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

- సోమశిలకు ప్రమాద హెచ్చరికలు
- ఆఫ్రాన్ నిర్మాణంపై అనుమనాలు
- కాంట్రాక్టర్‌కు నిధులు ఇవ్వని స్థితి
- నేడు ఇరిగేషన్‌శాఖ మంత్రి రాక

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

సోమశిల ప్రాజెక్టుతో జిల్లా రైతాంతం సాగునీటి , ప్రజల తాగునీటి సమస్యలు తీరుతున్నాయి. ప్రస్తుతం 78 టిఎంసీల సామర్థ్యంతో ఉంది. భారీగా వర్షాలు వచ్చినప్పుడు అన్ని గేట్లు తీసి పెన్నాకు నీరు విడుదల చేస్తున్నారు. ఇటీవల కాలంలో భారీగా పెన్నాకు నీరు వస్తుంది. ఈ సమయంలో ప్రాజెక్టుకు ముందుబాగంలో ఆఫ్రాన్ గతంలో నిర్మించారు. ప్రస్తుతం అది దెబ్బతింది. చిన్నపాటి వర్షాలు వచ్చి, ప్రాజెక్టు గేట్లు ఎత్తితే ఉన్నది కూడా కొట్టుకుపోయే పరిస్థితికి చేరింది. ఇది ఇలాగే కొనసాగితే ప్రాజెక్టు ఉనికే ప్రమాదమని ఇరిగేషన్ నిపుణులు చెబుతున్నారు. ఏన్నో యేళ్లగా సిపిఎం, టిడిపి, వైసిపి దీని నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నాయి. పెన్నా డెల్టా రైతాంగం అనేక సార్లు ఆందోళనలు చేపట్టింది. 2020-21లో వచ్చిన భారీ వర్షాలు, వరదలకు ఆఫ్రాన్ కొట్టుకుపోయింది. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెల్లూరు వచ్చిన సమయంలో దీనికి రూ 120 కోట్లు మంజూరుచేశారు. టెండర్లలో దీనిని రూ 99 కోట్లకు కాంట్రాక్టర్ పాడుకున్నారు. రూ 22 కోట్లు విలువైప పనులు చేశారు. ప్రభుత్వం దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోకపోవడం.. నిధులు సకాలంలో ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్ వెళ్లిపోయారు. తనకు రావాల్సిన బిల్లుల కోసం కోర్టుకు వెళ్లాల్సి వచ్చింది. అప్పటి నుంచి దీనిని పూర్తి చేయడానికి ఎవ్వరూ ముందుకురావడం లేదు. ఈ పనిచేయకపోతే ప్రాజెక్టు ఉనికే ప్రమాదం వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సోమశిల పరిధిలోని కాలువులు పూడిక తీయక, గుర్రపు డెక్క పేరుకుపోయింది. ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేసినా రైతులకు ఉపయో గపడకుండా సముద్రంలో కలిసి పోతున్నాయి. కండలేరు ప్రాజెక్టు ఉమ్మడి జిల్లాలో ఉన్నప్పటికీ స్థానిక ప్రజలకు ఉపయోగం అంతంత మాత్రమేనని చెప్పాలి. ఈ రెండు ప్రాజెక్టులను పరిశీలించడానికి రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నేడు జిల్లాకు రానున్నారు. ఆదివారం ఉదయం సోమశిల, కండలేరు ప్రాజెక్టులు సందర్శిం చనున్నారు. ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహి స్తారు. మంత్రి మాటలు చెబుతారా ? మనీ ఇస్తారా ? అని జిల్లా రైతాంతం ఆశగా ఎదురుచూస్తోంది.

సోమశిల ప్రాజెక్టు (ఫైల్)

ఆఫ్రాన్ పనులు వెంటనే చేపట్టాలి

వ్యవసాయ కార్మిక సంఘం

సోమశిల ప్రాజెక్టు పరిధిలోని ఆఫ్రాన్ పనులు వెంటనే చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ప్రజలకు, రైతులకు ఎంతో ఉపయోగపడే ఈ ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురైతొందని, ఇదే జరిగితే ప్రాజెక్టు ఉనికికే ప్రమాదమన్నారు. సోమశిల, కండలేరు పరిధిలోని కాలువుల్లో పూడిక తీసి, రైతులకు ఉపయోగపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి కోరారు.

సీజ్ చేసిన ట్రాక్టర్లు

ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి -గుడ్లూరు : మండలంలోని గుళ్లపాలెం దగ్గర ఉన్న మన్నేరులో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక లోడ్ చేసు కుని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. దీంతో .రెండు ట్రాక్టర్లును శనివారం స్వాధీనం చేసుకుని ట్రాక్టర్ డ్రైవర్లును అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి కందుకూరు కోర్టులో హాజరు పరిచినట్లు గుడ్లూరు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు.

నూతన ఎస్‌పిగా కృష్ణకాంత్

కె.ఆరీఫ్ హఫీజ్ బదిలీ

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖలో బదిలీల్లో భాగంగా 37 మంది ఐపిఎస్‌లకు స్థానచలనం కలిగించింది. ఈ క్రమంలో జిల్లా ఎస్‌పిగా పనిచేస్తున్న కె.ఆరీపీహఫీజ్‌కు స్థానఛలనం కలిగింది.కర్నూల్ జిల్లా ఎస్‌పిగా పనిచేస్తున్న జి.కృష్ణకాంత్‌ను జిల్లా నూతన ఎస్‌పిగా జి.కృష్ణకాంత్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించనున్న జి.కృష్ణకాంత్ అనంతపురం జిల్లా గుత్తి మండలం దొండపాడు గ్రామానికి చెందిన ఒక వ్యవసాయ కుటుంబానికి చెందిన వారు. గుత్తి జడ్‌పి హైస్కూల్లో పదో తరగతి, గుంతకల్లు శంకరా నందగిరి స్వామి కళాశాలలో ఇంటర్, హర్యానా ఎన్‌డిఆర్ కల్నల్‌లో బిఎస్‌సీ బయోటెక్నాలజీ, ఎంఎస్‌సి బయోటెక్నాలజీ పూర్తి చేశారు. 2017 డిసెంబరు 18న పోలీసు సర్వీసులో జాయిన్ అయ్యారు. గ్రే హౌండ్స్‌లో అసిస్టెంట్ కమాండ్‌గా, తూర్పుగోదావరి జిల్లా చింతూరులో అడిషినల్ ఎస్‌పిగా, అల్లూరి సీతారామరాజు జిల్లా రంప చోడవరంలో ఆపరేషన్స్ అడిషినల్ ఎస్‌పిగా, కర్నూల్ ఎస్‌పిగా విధులు నిర్వహించారు.

కృష్ణకాంత్, ఐపిఎస్

జిపిఎస్ గెజిట్‌ను రద్దు చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిపిఎస్ గజిట్‌ను తక్షణమే రద్దు చేయాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా యుటిఎఫ్ కార్యాలయం వద్ద జిపిఎస్ గెజిట్ పత్రాలని దహనం చేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవ కోటేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చేదానికి ముందు పాత పెన్షన్ విధానాన్ని అమలు పరుస్తానని చెప్పి ఐదేళ్లు అమలు పరచక పోగా దుర్మార్గమైన జిపిఎస్ విధానాన్ని శాసనసభల్లో చట్టం చేసిందన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులు కాకముందే జిపిఎస్ చట్టాన్ని గెజిట్ రూపంలో విడుదల చేయటాన్ని యుటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. దీనిని వెంటనే రద్దు చేయాలన్నారు. పాత పెన్షన్ విధానం అమలుకు ప్రతిపాదనలు రూపొందించాలని, లేదంటే జిపిఎస్ పోరాట కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉధతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వివి శేషులు, జివి చలపతి శర్మ జిల్లా కార్యదర్శులు ఎన్. సురేంద్రబాబు ఎం. రవిబాబు మండల నాయకులు అమర్నాథ్ సుబ్రహ్మణ్యం, పార్వతీశం, రామ్మోహన్ మనోహరం ఉన్నారు.

గెజిట్ ప్రతులను దగ్ధం

పల్లా శ్రీనివాసరావును కలిసిన మోషే

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు 'పల్లా'కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్ర టిడిపి అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావును శనివారం మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తెలిపారు. 2019 నుంచి 2024 వరకు టిడిపి కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలిచిన వారిని , మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తీసుకు రావడం కోసం శాయశక్తుల శ్రమించిన వారిని గుర్తించి వారికి నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేసి విజ్ఞప్తి చేసినట్లు మోషే మీడియాకు తెలిపారు. స్పందించిన అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి నామినేటెడ్ , పార్టీ పదవులలో సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారని మోషే తెలిపారని ఆయన వెల్లడించారు. పల్లాను కలిసినవారిలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ కుమార్, ఉలవపాడు మండలం తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్ ఉన్నారు.

ప్రభుత్వ సంగీత, నత్య పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం ప్రభుత్వ సంగీత నత్య పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి వివిధ కోర్సులలో ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపల్ సి. జ్యోతిర్మయి గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు దరఖాస్తు రుసుము 50/-రూపాయలు చెల్లించి పాఠశాలలో అందుబాటులోనున్న గాత్రం సంగీతం, వైలెన్, భరతనాట్యం,మదంగం మరియు డోలు వంటి విభాగాలలో చేరవచ్చని ఆమె తెలిపారు.నాలుగేళ్ల కాల పరిమితి తో సర్టిఫికెట్ కోర్సు అలాగే సర్టిఫికెట్ కోర్సు ఉత్తీర్ణులైన వారు రెండేళ్ల కాలపరిమితితో డిప్లొమా కోర్సు చేయడానికి అర్హులని ఆమె వివరించారు. సర్టిఫికెట్ కోర్సులో చేరేందుకు01.07. 2024 నాటికి పదిసంవత్సరాల వయసు నిండి ఉండాలన్నారు. విద్యార్థులకు, గహిణులకు, ఉద్యోగులకు అనువైన సమయాల్లోనే పాఠశాలలో శిక్షణ ఉంటుందని ఆసక్తి కలవారు ఇతర వివరాలకు ఆర్టీసీ బస్టాండ్ సమీపానగల %ఞూక్మ% కళ్యాణమండపం ప్రక్కనగల డాక్టర్ఎస్పీ.బాలసుబ్రమణ్యం ప్రభుత్వ సంగీత, నత్య పాఠశాలలో దరఖాస్తులు పొందవచ్చని తెలిపారు.పూర్తి చేసిన దరఖాస్తులను ఆగస్టు 31వ తేదీలోగా పాఠశాలలో అందజేయాలన్నారు.0861-2328285, 9000 786599 నెంబర్లకు సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు.

చోరీ కేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు : బుచ్చిరెడ్డిపాళెం, బ్రాహ్మణ వీధి ప్రాంతంలో చోటు చేసుకున్న భారీ దొంగతనం, టిపి గూడూరులోని జ్వాలాముఖి అమ్మవారి దేవస్థానంలో, రైతు భరోసా కేంద్రంలో జరిగిన దొంగతనం నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 41.6 సవర్ల బరువు కలిగిన బంగారు ఆభరణాలు, శ్యాంసన్ టెలివిజన్‌ను స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జల్సాలకు అలవాటు పడి ,సులువుగా నగదు సంపాదించాలన్న ఆలోచనతో దొంగతనాలు చేసి తప్పించుకొని తిరుగుతున్న షేక్ గౌస్‌బాషా, షేక్ అల్తాప్, షేక్ అబీద్ అను ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. దొంగతనం కేసులను చేదించడంలో, నేరస్తులను అదుపులోకి తీసుకోవడంలో ప్రతిభను కనపరిచిన పోలీసు సిబ్బందిన పోలీసు శాఖ ఉన్నతాధికారులు అభినందించారు.

మంత్రి 'నిమ్మల'కు స్వాగతం

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శనివారం సాయంత్రం 7 గంటలకు ఆర్ అండ్ బి అతిథి గహానికి చేరుకున్నారు. ఆయనకు పలువురు ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఆదివారం ఉదయం 8.30 గంటలకు నగరం నుండి బయలుదేరి10.45 గంటలకు సోమశిల రిజర్వాయర్ ను తనిఖీ చేస్తారు. మధ్యాహ్నం 1.30 గంటలకు కండలేరు రిజర్వాయర్ ను తనిఖీ చేస్తారు. 2.30 గంటలకు కండలేరు వద్ద ఇరిగేషన్ అధికారులతో సమీక్ష చేస్తారు. సాయంత్రం4.45 గంటలకు నగరంలోని ఆర్అండ్‌బి అతిధి గృహానికి చేరుకుంటారు.

'అమ్మకు వందనం'పై పొంతన లేని వ్యాఖ్యలు సరికాదు

ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-నెల్లూరు :

ఇటీవల రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం ఎన్నికలకు ముందు మ్యానిఫెస్టోలో పేర్కొన్న దానికి విరుద్ధంగా 'అమ్మకి వందనం' పథకం అమలుకు సరికొత్త నియామాలతో అమలు చేస్తున్నట్లు కొత్త సమాచారం విడుదల చేయడం దారుణమని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను నరేంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. టిడిపి నాయకులు అధికారంలోకి రాకముందు ఒక రకంగా అధికారంలోకి వచ్చిన తరువాత మరో రకంగా నూతన ప్రభుతం వారు అమ్మకి వందనం సంక్షేమ పథకంపై కొత్త నియమాలు విధించడం అన్యాయమన్నారు. ఎన్నికలకు ముందు టిడిపి మ్యానిఫెస్టోలో ఇంటర్ వరకు చదువుకునే ప్రతి విద్యార్థికి ఒక ఇంట్లో ఎంత మంది ఉంటే అందరికీ రూ. 15 వేలు అందజే స్తామని మ్యానిఫెస్టోలో ద్వారా ప్రకటించిం దన్నారు. ప్రస్తుతం ఇటీవల చేసిన వ్యాఖ్యలు నిమిత్తం కేవలం అమ్మకు వందవనం పథకం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులుకి మాత్రమే ఇస్తామని ప్రకటించడం న్యాయం కాదన్నారు. ఇది ఎంత వరకు కరెక్ట్ కాదు అని ప్రభుతం అధికారంలోకి రావటం వెంటనే అమ్మకు వందనం పథకం పైన చంద్రబాబు నాయుడు చెప్పిన మాటలు ఇచ్చిన హామీలు తప్పుతున్నట్లు ఉందన్నారు. ఈ విధంగా చేయడం వలన విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉంటుంది అని వారు తెలియచేశారు. అమ్మకి వందనం సంక్షేమ పథకం ప్రతి విద్యార్థికి అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్రశాంతిరెడ్డి

'ఆనం'తో ప్రశాంతిరెడ్డి భేటి

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక సంతపేట ప్రాంతంలోని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి క్యాంపు కార్యాలయంలో కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. వేమిరెడ్డి ప్రశాంతి కి శాలువాతో సత్కరించి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్వాగతం పలికారు. అనంతరం కోవూరు నియోజకవర్గంలోని పలు సమస్యలపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సుదీర్ఘంగా చర్చించారు. నియోజ కవర్గంలోని అభివద్ధి పనులకు సహకారం అందించాలని మంత్రిని ప్రశాంతిరెడ్డి కోరారు. కోవూరు నియోజకవర్గ అభివద్ధికి ఎల్లవేళలా తన పూర్తి సహకారం ఉంటుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి హామీ ఇచ్చారు.

రొట్టెల పండుగ ఏర్పాట్లు పర్యవేక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు

రొట్టెల పండుగ సందర్భంగా దర్గా పరిసరాలను, పోలీస్ కంట్రోల్ రూమ్, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను చేస్తున్న ఏర్పాట్లను ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ స్వయంగా సందర్శించి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. శనివారం ఆయన బారాషాహిద్ దర్గా పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. జిల్లా అధికార యంత్రాంగానికి, కార్పోరేషన్ సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు.ముఖ్యంగా దర్గా ఎంట్రీ , ఎగ్జిట్ పాయింట్, మెయిన్ దర్గా, ఘాట్ ఏరియా, రొట్టెలు మార్పిడి చేసే ప్రదేశాలను ఇతర అధికారులతో కలిసి సదర్శించి బారికేడింగ్, ఏర్పాట్లపై తగిన సూచనలు చేశారు.అల్ ఇండియా రేడియో స్టేషన్, జడ్‌పి కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, టిబి హాస్పిటల్, ఎస్‌టి జోసెప్ స్కూల్, ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం ఎదురుగా ఉన్న స్థలం, డిఎస్ఎన్ ఫంక్షన్ హాల్ కు ఇరువైపులా ఉన్న ఖాళీ పార్కింగ్ స్థలాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం సిబ్బందికి దర్గా ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ లలో ఉండే రద్దీకి తగ్గట్లుగా అన్ని జాగ్రత్తలు ఏర్పాటు చేయాలని సలహా ఇచ్చారు. నెల్లూరు టౌన్ కు చుట్టుపక్కల ఉన్న మార్గాల నుంచి వచ్చే వాహనాలకు పార్కింగ్ ప్రదేశం ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు.

ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎస్‌పి

సమస్యలను పరిష్కరించండి..

ప్రజాశక్తి-నెల్లూరు

దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు జనరల్ సెక్రటరీ కమల్ కిరణ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వై వెంకటేశ్వర్లు, ఆర్ ఇందిరా, పరిమళ నేతత్వంలో కలిసి వైద్య ఆరోగ్య శాఖలోని కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఎఎన్ఎం లకు విఫరీతంగా యాప్లు పెంచడం వల్ల ఫీల్డ్ లో మంచిగా ఆరోగ్య సేవలందించలేకపోతున్నారన్నారు. ఫీల్డ్ సిబ్బందికి ఎఫ్ఆర్ఎస్ మినహాయింపు ఇవ్వాలని కోరారు. 143 జీవో రేషన్లైజేషన్ ప్రక్రియ పై చర్చించి నిర్ణయం తీసుకుని ఉద్యోగులు పనిచేసే చోట జీతం వచ్చేటట్లు కృషి చేయాలని కోరారు. హంస జిల్లా నాయకులు ఎస్కే జలీల్ అహ్మద్, ఆసియా బేగం, సుమతి, అరుణ రాణి, విజయ బెనర్జీ, గౌస్ బాషా, మాధవరావు, వెంకటసుబ్బయ్య, వెంకటేశ్వరరావు, శ్రీనివాసులు, రాజ్యలక్ష్మి, ప్రసాద్, వేణు, శ్రీనివాసులు పాల్గొన్నారు. కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ని ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు జనరల్ సెక్రెటరి కమల్ కిరణ్ గార్ల ఆధ్వర్యంలో గౌరవప్రదంగా కలవడం జరిగింది, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఉద్యోగులు అందరి తరపున హదయపూర్వక అభినందనలు తెలిపారు.

జిల్లాకు 100 నూతన బస్సులు : ఆర్‌ఎం

ప్రజాశక్తి- కందుకూరు

త్వరలో కందుకూరుకు ఏడు నూతన బస్ సర్వీసులు రానున్నాయని ఆర్‌టిసి ఆర్‌ఎం జి.విజయ రత్నం పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాకి 100 బస్సులు కొత్తవి వస్తాయని ఆయన తెలిపారు. శనివారం కందుకూరు వచ్చిన అయన ఇక్కడ మాట్లాడారు. ఆర్‌టిసి సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి కషి చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం గ్యారేజ్‌లో పనిచేసే మెకానిక్ సిబ్బంది సమీక్ష చేశారు. ఆయన మాట్లాడుతూ అందరూ సమన్వయంతో, సహకార దక్పథంతో పనిచేసి ఆర్‌టిసి ఇతోధిగా అభివద్ధికి సహకరించాలని సూచించారు. కందుకూరు ఇన్చార్జి డిఎం. ఆర్. శ్రీనివాసులు, అసిస్టెంట్ డిపో మేనేజర్ ప్రసాదరావు ఉన్నారు

'మాలకొండ' అభివృద్ధికి కృషి : ఇంటూరి

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

దాతలను ప్రోత్సహించి ఆలయ అభివృద్ధి మరింత కషి చేయాలని ఎంఎల్ఏ్ శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. మండలంలోని మలకొండ లక్ష్మీనసింహస్వామిని శనివారం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు దర్శించుకున్నారు. ఎం ఎల్ఎకు ఆలయ అదికారులు ఘనంగా స్వాగతం పలికారు. గర్భగుడిలో ప్రధాన ఉప అర్చకులు గౌరీశంకర్ అష్టోత్తర ప్రత్యేక పూజలు చేసి శాలువా.. పూలమాలతో సత్కరించారు. స్వామివారి ప్రసాదం స్వీకరించారు. అనంతరం కోనేరు.- మహ అన్నదానం. లడ్డుటర్, దర్శన అనంతరం బయటకు వచ్చే మెట్లమార్గం. కేశఖండన చాలా, దుకాణాలు, మరుగుదొడ్లు తదితర పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆలయ పరి సరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఆలయ అభివద్ధికి కి సహకరించే దాతలకు ఆలయ సకల మర్యాదలతో స్వాగతించి ప్రత్యేక పూజలు చేయించాలని తెలిపారు భక్తులకు నాణ్యమైన భోజనం పెట్టాలని తెలిపారు. ఆలయ సహయ కమీషనర్ కెబి శ్రీని వాసరావు, తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు,మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, నాయకులు కాకుమాను హర్ష కుమార్, నవ్వులూరి రాజా రమేష్, కామి నేని అశోక్, కాకుమాను ఆంజనేయులు, వలేటి నరసింహం, పి మోహన్ రావు ఉన్నారు.

మాలకొండ ఆలయంలో ఎంఎల్ఎ 'ఇంటూరి'

పోటెత్తిన భక్తులు

వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి పంచా యతీలో వెలసి ఉన్న మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహాస్వామి దేవస్థా నానికి శనివారం యాత్రికులు పోటెత్తారు ఆలయ కార్యనిర్వాహనాధికారి కె. బి. శ్రీనివాసరావు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించారు. ఎస్ ఐ బాలుమహేంద్ర నాయక్ ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు.

3 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు

అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ముఠా సభ్యులను నవాబుపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు మీడియాకు వెల్లడించారు. భగత్‌సింగ్ కాలనీ, టిడ్కో ఇళ్ల పరిసర ప్రాంతాల్లో పొదల్లో దాచి అక్రమంగా తరలించేందుకు సిద్దంగా ఉన్నారన్న పక్కా సమాచారం రావడంతో నవాబు పేట పోలీసులు దాడులు నిర్వహించి నిందితులను అరెస్టు చేశారు. నగరానికి చెందిన షేక్ షాహూల్ హమీద్, షేక్ అల్లాబక్షులు 3 కేజీల 200 గ్రాముల గంజాయిని పోలీసులు సీజ్ చేశారు. ఈ నిందితులను అదుపులోకి తీసుకోవడం, గంజాయిని సీజ్ చేయడంలో ప్రతిభను కనపరిచిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

మంత్రి సత్యప్రసాద్‌కు సన్మానం



ప్రజాశక్తి-ఉదయగిరి : టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుదివ్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి సత్యప్రసాద్ ఇరువురికి టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మాజీ జెడ్‌పి చైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా శనివారం చెంచలబాబు మాట్లాడుతూ మంగళగిరిలో టిడిపి కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా వేర్వేరుగా వారిరువురిని కలిశామన్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావుదివ్ నియమించడం సంతోషదాయకమన్నారు. రెవెన్యూ శాఖ మంత్రిగా సత్యప్రసాద్ బాధ్యతలు చేపట్టడం మరింతగా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రజలకు రైతులకు వారితో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

శ్రావణ్ కుమార్‌కు సన్మానం

ప్రజాశక్తి-బిట్రగుంట : ఏపి ఠీసెట్ కామన్ ఎంట్రన్స్‌లో 2వ ర్యాంకు సాధించిన కట్టెవల్లి శ్రావణకుమార్‌ను భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో శనివారం కావలి టిడిపి సీనియర్ నాయకులు తిరువీధి ప్రసాద్ ఘనంగా సన్మానించారు. ఎంఎల్‌ఎ కావ్యక్రిష్ణారెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిచిన సందర్భంగా చేపట్టిన పాదయాత్రలో భాగంగా ఆదరణ కేంద్రం విచ్చేసిన తిరువీధి ప్రసాద్ మాట్లాడుతూ కావలి నియోజకవర్గానికి చెందిన కట్టెవల్లి శ్రావణ్‌కుమార్ రెండో ర్యాంకు రావడం అందరికీ గర్వకారణమన్నారు. విద్యను ప్రోత్సాహించడం అందరి కర్తవ్యమన్నారు. భీమవరం బాలాజీ, అలహర్ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అభినందనలు

ప్రజాశక్తి-కావలి : హైదరాబాద్ నగరంలో నృత్య ప్రదర్శన చేసి అందరి మన్ననలు పొంది, కావలికి మంచి గుర్తింపు తెచ్చిన సంయుక్త నృత్య కళా నిలయం నాట్య గురువు గంగిపట్టు లిఖితను, వారి శిష్య బృందాన్ని శనివారం కావలి పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ పి.శివ ప్రసాద్, విశ్రాంత ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ ఎం.చంద్రశేఖర్, విశ్రాంత లెక్చరర్ ఎం వి ఎస్ ప్రసాద్ రావు శనివారం అభినందించి, మెమెంటోలను, సర్టిఫికెట్లను అందజేశారు. నాట్యగురువు గంగిపట్టు లిఖితను సన్మానించారు. హైదరాబాద్‌లో మంచిగా నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులకు ఆశీస్సులు అందజేశారు.అనేక ప్రదర్శనలు నిర్వహించి కావలికి ఎంతోపేరు ప్రఖ్యాతలు తేవాలని సూచించారు.

విరాళాలు సేకరణ

ప్రజాశక్తి-వరికుంటపాడు : వరికుంటపాడులో వెలసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో 21వ గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు పెద్ద ఎత్తున నిర్వహించేదుకు ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయించుకున్నారు. ఈ ఏర్పాట్లకు సంబంధించి వరికుంటపాడులో మహిళలు శనివారం ఇంటింటికి తిరిగి విరాళాలను సేకరించారు.

ఆందోళన వద్దు..

ప్రజాశక్తి-వరికుంటపాడు : తల్లికి వందనం పథకంపై టిడిపి రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను ఇంకా ఖరారు చేయలేదని, తల్లులు ఎవరు ఆందోళన చెందవద్దు అని ఉదయగిరి నియోజకవర్గం ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఆయన సంబంధించిన పాఠశాల విద్యాశాఖ ప్రకటన చేసిందన్నారు. తల్లికి వందనంపై జి.వో.29 కేవలం ఆధార్‌కు సంబంధించింది మాత్రమే అని తెలిపారు. ఇంకా ఈ పథకం విధి, విధానాలు ప్రభుత్వం రూపొందించిన తరువాత విడుదల చేస్తారని అప్పటి వరకు ఎలాంటి అపప్రచారాలు నమ్మవద్దు అని ఆయన సూచించారు. మార్గదర్శకాలను విడుదలను నియోజకవర్గంలోని తల్లులు గమనించాలని తెలిపారు.

ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాలలో అడ్మిషన్లు

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని డాక్టర్ ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి వివిధ కోర్సులలో ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపల్ సి.జ్యోతిర్మయి ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు దరఖాస్తు రుసుము రూ.50 చెల్లించి పాఠశాలలో అందుబాటులోనున్న గాత్రం సంగీతం, వైలిన్, భరతనాట్యం, మృదంగం, డోలు వంటి విభాగాలలో చేరవచ్చని ఆమె తెలిపారు. నాలుగేళ్ల కాల పరిమితితో సర్టిఫికెట్ కోర్సు అలాగే సర్టిఫికెట్ కోర్సు ఉత్తీర్ణులైన వారు రెండేళ్ల కాలపరిమితితో డిప్లొమా కోర్సు చేయడానికి అర్హులని ఆమె వివరించారు. సర్టిఫికెట్ కోర్సులో చేరేందుకు 1.7.2024 నాటికి పదిసంవత్సరాల వయస్సు నిండి ఉండాలన్నారు. విద్యార్థులు, గృహిణులు, ఉద్యోగులు అనువైన సమయాల్లో పాఠశాలలో శిక్షణ ఉంటుందని తెలిపారు. ఆసక్తి కలవారు ఇతర వివరాలకు ఆర్‌టిసి బస్టాండ్ సమీపాన, డివిజినల్ కళ్యాణ మండపం పక్కన ఉన్న డాక్టర్ ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాలలో దరఖాస్తులు పొందవచ్చని తెలిపారు. ఆ దరఖాస్తులను ఆగస్టు 31వ తేదీలోగా పాఠశాలలో అందజేయాలన్నారు. ఫోన్ 0861-2328285, 90007 86599 నెంబర్ ద్వారా వివరాలు తెలుసుకోవచ్చని ప్రిన్సిపల్ తెలిపారు.

'ఆనం'ను కలిసిన ఆలయ కమిటీ సభ్యులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నెల్లూరు క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని ఆత్మకూరు అభయాంజనేయస్వామి దేవస్థాన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా వారిని కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం దేవస్థానంలో జరుగుతున్న పూజా, కార్యక్రమాలు, నిర్మాణంలో ఉన్న స్వామి వారి కళ్యాణ మండపం విశేషాలను వారిని అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎఎంసి చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి, వంశీయులైన మాజీ ఉపసర్పంచ్ చల్లా రవికుమార్‌రెడ్డి, సోమవరపు నారాయణరెడ్డి, శేషారెడ్డి, పండిపాటి సుధాకర్ రెడ్డి ఉన్నారు.

24 గంటల్లో రోడ్డు సమస్య పరిష్కారం

ప్రజాశక్తి-కోవూరు : బుచ్చిరెడ్డిపాలెం - చెన్నూరు రోడ్డు రేబాల కాలువపై నిర్మించిన పురాతన కల్వర్టు రోడ్డుపై వర్షపు నీరు చేరి ఏర్పడిన గుంతలతో నిలిచి నీరుతో వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కల్గిస్తుంది. దాంతో స్థానిక ప్రజలు కమిషనర్ రమణబాబు దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే పరిస్థితి సమీక్షించి ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి తెలుపడంతో వెంటనే అధికారులకు రోడ్డు పనులు చేపట్టాలని ఆదేశించారు. దాంతో శుక్రవారం రాత్రి నుంచే వారం రోడ్డు పనులు ప్రారంభించారు. బుచ్చి నగర ప్రజలు ఎంఎల్‌ఎ ప్రశాంతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ప్రజాశక్తి-కొండాపురం : మండలంలోని గరిమెనపెంట పంచాయతీ కోయవారిపల్లి పుల్లేరు వాగు నుండి పామూరుకు ఇసుక అక్రమంగా తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను ఒక జెసిబిని ఎస్‌ఐ మహేంద్ర శనివారం అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఆయన వివరాలు తెలియజేశారు. ప్రకాశం జిల్లా పామూరు మండలానికి చెందిన వ్యక్తులు గత కొంతకాలంగా ఇసుక అక్రమంగా తోలుతున్న సమాచారం రావడంతో దాడి చేసినట్లు తెలిపారు. దాడిలో ఐదు ట్రాక్టర్లు ఒక జెసిబిపై కేసు నమోదు చేసి మైనింగ్‌శాఖకు అప్పగించనున్నట్లు తెలిపారు.

పోస్టల్ ఆధ్వర్యంలో ఎక్సలెన్స్ అవార్డ్స్

ప్రజాశక్తి-కావలి : కలెక్టర్ ఆఫీస్‌లో ఉన్న తిక్కనప్రాంగణంలో శుక్రవారం నెల్లూరు డివిజనల్ లెవెల్ ఎక్సలెన్స్ అవార్డ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు పోస్టల్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొనగా ఎ.ఎస్.పి. ఎస్.ఆర్‌కె. ప్రసాద్ సభను ప్రారంభించారు. కావలి ఎఎస్‌పి మల్లేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ రీజన్‌లో నెల్లూరు జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. అనంతరం సూపరింటెండెంట్ చేతుల మీదుగా కావలి హెడ్ పోస్ట్‌మాస్టర్ ఎ.వి.కృష్ణయ్య, కావలి బిపిఎం సాయి కృష్ణ, పలువురు బిపిఎలు, పోస్ట్‌మెన్, అవార్డ్ గ్రహీతలకు అవార్డ్ అందజేశారు. పోస్టల్ డివిజనల్ సిబ్బంది, పోస్ట్‌మెన్, ఎమ్.టి.ఎస్‌లు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

పాలిటెక్నిక్‌లో ప్రవేశానికి దరఖాస్తు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు పాలిటెక్నిక్ కళాశాలలో, ఇంటర్ వృత్తి విద్య ద్వారా డిప్లొమా ద్వితీయ సంవత్సరంలో చేరడానికి స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నెల్లూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్, నోడల్ ప్రిన్సిపల్ జె.రాధాకృష్ణ తెలిపారు. ఐటిఐ ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన వారు 16వ తేదీ నుంచి 5 గంటల్లోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు. 18వ తేదీన ప్రవేశాలు కల్పిస్తామని వివరించారు. అభ్యర్థులు ఒరిజినల్, ఫొటో కాపీ సర్టిఫికెట్లతో హాజరుకావాలని తెలిపారు.

పశుగ్రాస వారోత్సవాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని బోయిలచిరువెళ్లలో పశుగ్రాస వారోత్సవాలను శనివారం కరటంపాడు పశువైద్యాధికారి డాక్టర్ కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశుసంవర్ధకశాఖ ఎడి డాక్టర్ ఎస్.జయచంద్ర హాజరై మేలైన పశుగ్రాసాల సాగు, ప్రాముఖ్యత, పశు గ్రాసాల పెంపకం, పప్పు జాతి పశుగ్రాసాల ప్రాముఖ్యతను వివరించారు. పశుగ్రాసాలను ఎక్కువగా సాగుచేసి రైతు సేవచేయాలన్నారు. పశుసంవర్ధకశాఖ సహాయకులు వేణు, స్థానిక సర్పంచ్ బొలిగర్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆగిన సోమశిల హైలెవల్ కెనాల్ పనులు

- పడమటినాయుడుపల్లి రిజర్వాయర్ పనుల ఊసేలేదు
- పరిహారం కోసం గ్రామస్తుల పడిగాపులు

ప్రజాశక్తి-మర్రిపాడు

సోమశిల హైలెవల్ కెనాల్ బ్రిడ్జీ

పడమటినాయుడుపల్లి గ్రామం బోర్డు

మెట్టప్రాంత మండలాలకు తాగు, సాగు నీరందించేందుకు అప్పటి ప్రభుత్వాలు ఆనం సంజీవరెడ్డి సోమశిల హైలెవల్ కెనాల్ పనులకు శంకుస్థాపన చేశారు. కానీ కొన్ని మండలాలకు సోమశిల జలాశయం ప్రాజెక్ట్ వర ప్రసాదినిగా మారింది. నిర్ణీత గడువుకు పనులు పూర్తయ్యి ఉంటే మెట్ట ప్రాంతవాసులకు తాగు, సాగునీటి ఎద్దడి తీరి సుభిక్షంగా ఉండేది. అయితే శిలాఫలకం వేసి 11 సంవత్సరాలు గడిచినా ఇప్పటికి 60శాతం పనులు పూర్తికాలేదు. మొదటి విడతలో పూర్తి కావాల్సిన రిజర్వాయర్ పనులు నిలిచిపోగా, రెండవ ఫేజ్‌లో రాజర్వాయర్ పనులు జరుగుతుండడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రిజర్వాయర్ల నిర్మాణాలలో భాగంగా మొదటి పడమటి నాయుడుపల్లి రిజర్వాయర్ పనులు మొదలు కాక నిర్వాసితులకు తీవ్రఅన్యాయం జరిగిందని గ్రామస్తులు వాపోతున్నారు. భూసేకరణ సమస్య ప్రధాన అడ్డంకిగా మారిందని పనులు నిలుపుదల చేశామని చెప్పిన అధికారులు గ్రామంలోని 4రీచ్‌లలో భూసేకరణ క్లీరెన్స్ పూర్తయిందని పరిహారం తరువాయి అని రెవెన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహించి నిర్వాసితులకు తెలియజేశారు. సంవత్సరాలు గడుస్తున్నా మొదటి రిజర్వాయర్ నిర్మాణం ఊసే లేకపోగా నేటికీ పరిహారం అందలేదని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలోని కుంటవెల్లి పాడు, కొత్తూరు బిసి కాలనీ, అనంతపురం ముంపు గ్రామాలుగా ప్రకటించిన అధికారులు నిర్వాసిత గ్రామం ఏర్పాటుకు చర్యలు తీసుకోలేదు. వారి భూములను స్వాధీనం చేసుకుని ఉపాధి అంశాన్ని వదిలేశారు. రీసెటిల్‌మెంట్ అండ్ రీహేబిలిటేషన్ (ఆర్‌అండ్‌ఆర్) ప్యాకేజీని అమలు చేయలేదు. కేవలం భూములకు సంబంధించిన పరిహారాన్నే మరిచారు. నిర్వాసిత గ్రామాల నిర్మాణం గురించి కానీ, వారి ఇళ్ళు, చెట్లు, పశుసంపదకు కానీ నష్టపరిహారం పంపిణీ జరుగలేదు. పదేళ్ల క్రితం రిజర్వాయర్ మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేటికి పట్టించుకోకుండా ప్రభుత్వం ద్వారా గ్రామానికి వచ్చే అభివృద్ధి పనులకు ఏకరువు పెట్టి అధికారులు చోద్యం చూస్తున్నారని గ్రామస్తులు మండి పడుతున్నారు. ప్రస్తుతం వసతుల లేమితో సతమతమవుతున్నారు. ప్రధానంగా ముంపు గ్రామాల్లో ఇప్పటికీ నివసిస్తున్న వారి గృహాలకు, పశువుల శాలలకు, ఫలసాయం ఇస్తున్న చెట్లకు పరిహారం చెల్లించలేదు. దానిపై గతంలో నీటి పారుదల శాఖ అధికారులు సర్వే చేసినప్పటికీ గ్రామస్తులు సంతృప్తి చెందలేదు. సర్వేకూడా సక్రమంగా జరగలేదని పెదవివిరుస్తున్నారు. దానిపై అధికారులు ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అలాగే 18సంవత్సరాలు నిండిన యువకులకు ప్రత్యేక జీవన భృతి చెల్లించాల్సి ఉంది. గ్రామాన్ని వదిలి నిర్వాసిత గ్రామానికి తరలిపోయేందుకు కొత్త గ్రామం నిర్మాణం, స్థలం కేటాయింపు, ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సి ఉంది. నియోజక వర్గ శాసనసభ్యులు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఈ విషయంపై దృష్టి సారించి పడమటినాయుడు పల్లి గ్రామస్తులకు న్యాయం జరిగేలా చూడాలని, నిర్వాసితులు కోరుతున్నారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిపై పెట్టుకున్న ఆశలను నెరవేరుస్తారని గ్రామస్తులు ఎదురు చూస్తున్నారు.

పాత పింఛన్ పథకాన్ని పునరుద్ధరించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఉద్యోగులకు గతంలో ఉన్న పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, గత ప్రభుత్వం ఇచ్చిన జిపిఎస్ పథకం, అంతకు ముందుగా ఉన్న సిపిఎస్ పథకాలను వెంటనే రద్దు చేయాలని యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులకు సిపిఎస్ పెన్షన్ పథకం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామనే హామీతో అధికారంలోకి వచ్చిన గత జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సిపిఎస్ రద్దు మాట గాలికి వదిలేసి అంతకంటే మోసపూరితమైన జిపిఎస్‌ను అమలు చేస్తామని చెప్పిందని, నేడు స్పెషల్ చీఫ్ సెక్రటరీ పేరుతో జులై 12వ తేదీన అక్టోబర్ 20 నుండి గత ప్రభుత్వం ప్రతిపాదించిన జిపిఎస్ పెన్షన్ పథకం అమల్లోకి వస్తుందని గెజిట్ విడుదల చేశారన్నారు. దానిని ఎపి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఆత్మకూరు ప్రాంతీయ ఎపి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యాలయం వద్ద ఈ జిఒ 54 ప్రతులను దగ్ధం చేసి యుటిఎఫ్ తీవ్ర నిరసనను వ్యక్తం చేస్తూ వాటిని దహనం చేశారు. వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ జిఒ విడుదలను రద్దు చేయడమే కాకుండా వెంటనే సిపిఎస్ పెన్షన్ పథకాన్ని రద్దుచేసి పాతపెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని యుటిఎఫ్ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆత్మకూరు, ఎఎస్‌పేట, అనంతసాగరం ప్రాంతీయ మండలాల నాయకులు పాల్గొన్నారు.

పాదయాత్ర ప్రారంభం

ప్రజాశక్తి-కావలి : టిడిపి సీనియర్ నాయకులు తిరివీధి ప్రసాద్ చేపట్టిన పాదయాత్రను కావలి ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి శనివారం ప్రారంభించారు. స్థానిక నాయకులు ఎంఎల్‌ఎకు ఘన స్వాగతం పలికారు. ముందుగా కచ్చేరిమిట్టలోని వెంకటేశ్వర స్వామి గుడిలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎంఎల్‌ఎ పాల్గొన్నారు. అనంతరం కచ్చేరిమిట్ట వెంకటేశ్వర స్వామి గుడి వద్ద నుండి కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి గుడి వరకు తిరివీధి ప్రసాద్ చేపట్టిన పాదయాత్రలో ఆయన పాల్గొని, ట్రంక్ రోడ్డు వరకు నడిచారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ రాష్ట్రానికి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని, కావలి ఎంఎల్‌ఎ తాను గెలవాలని, తిరివీధి ప్రసాద్, యువ నాయకుడు భీమవరపు బాలాజీ పాదయాత్ర చేపట్టామన్నారు. ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా పాదయాత్ర పూర్తి కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

లేబాకుల కుటుంబానికి రామిరెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-కావలి : ఇటీవల మరణించిన లేబాకుల సుధాకర్‌రెడ్డి, శేషారెడ్డిల సోదరుడు లేబాకుల విజయ్‌కుమార్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను మాజీ ఎం.ఎల్.ఎ., కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పట్టణ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

- కెవిపిఎస్ డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు

కర్నూలు జిల్లాలో దళిత మహిళను ట్రాక్టర్‌తో తొక్కించి చంపేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తూ ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఆల్లూరి తిరుపాలు, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గంప సుధీర్‌కుమార్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఆదోని మండలంలో పెత్తందారులు చెలరేగిపోయారని తెలిపారు. భూ వివాదం నేపథ్యంలో దళిత మహిళపై ట్రాక్టర్ ఎక్కించి హత్య చేశారన్నారు. ఆమెకు సహాయంగా వచ్చిన మరో వ్యక్తిని తీవ్రంగా గాయపరిచారని తెలిపారు. అనంతరం గ్రామం విడిచి పారిపోయారన్నారు. శుక్రవారం పట్టపగలు జరిగిన ఈ సంఘటన కలకలం రేపిందన్నారు. నిందితులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని, ఈ దారుణానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నామన్నారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

వెలుగు విఒఎల కాలపరిమితి

జిఒను రద్దు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-అనంతసాగరం

మాట్లాడుతున్న నాయకురాలు సునీత

వెలుగు విఒఎలకు మూడు సంవత్సరాల కాలపరిమితి ఉండే జిఒను రద్దు చేయాలని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో ఉన్న వెలుగు విఒఎల యూనియన్ సిఐటియు కమిటీ సమావేశం మండల కార్యదర్శి అన్వర్ బాషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలుగు విఒఎలకు మూడేళ్ల కాలపరిమితి ఉండే జిఒను రద్దు చేయాలన్నారు. అలాగే విఒఎలకు ఇచ్చే వేతనం సంఘ బంధం అకౌంట్‌లో కాకుండా నేరుగా విఒఎల అకౌంట్‌లో వేయాలన్నారు. ఈ మధ్య కాలంలో విఒఎలపై రాజకీయ వేధింపులు జరుగుతున్నాయని, వాటిని ఆపి ఎవరైతే మొదటి నుండి పని చేస్తున్నారో వారిని విఒఎలుగా కొనసాగించాలని కోరారు. మండలంలోని స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు జరుగుతున్నాయని, తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. అనంతరం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకురాలు సునీత మాట్లాడుతూ పోరాడితేనే హక్కులు సాధించుకుంటామని, స్కీమ్ వర్కర్‌లకు, కార్మికులకు సిఐటియు అండగా ఉంటుందన్నారు. విఒఎలు చేసే పోరాటాలకు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు మదత్తుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల వెలుగు విఒఎల యూనియన్ నాయకురాలు లక్ష్మి, సుజాత, సుజన, షాహిద్, సుప్రియ, మండలంలోని విఒఎలు పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-కావలి : కావలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముసునూరు గ్రామంలో తాళ్ళపాలెం మురళి (50) అనే నాయీ బ్రాహ్మణుడు తన మానసిక స్థితి సరిగా లేక శనివారం తన ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. మృతుడి తండ్రి మాల్యాద్రి ఫిర్యాదు మేరకు వివరాలిలా ఉన్నాయి. కావలి మండలం, ముసునూరు గ్రామంలోని వినాయక కాలనీకి చెందిన తాళ్లపాలెం మురళి అనే తన కుమారుడికి 25యేళ్ల కిందట వివాహమైనట్లు, వివాహమైన ఒక సంవత్సరానికి భార్యా భర్తల మధ్య మనస్పర్థలు వచ్చి, కోర్టు ద్వారా విడాకులు తీసుకున్నట్లు తెలిపారు. అప్పటినుండి మురళి ఏ పనికి పోకుండా ఇంటి వద్దనే ఉంటున్నట్లు, శనివారం ఉదయం 7 గంటలకు మృతుడి తండ్రి అయిన మాల్యాద్రి, దేవిథియేటర్ రోడ్డులో ఉన్న సెలూన్ షాపుపనికి పోయినట్లు, మృతుడు మురళి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని చనిపోయినట్లుగా మృతుడి తండ్రి మాల్యాద్రి రిపోర్ట్ చేశారు. ఈ రిపోర్టు మేరకు కావలి రూరల్ సి.ఐ. కె.శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కూలిన వెంకటేశ్వరపురం బ్రిడ్జి

ప్రజాశక్తి-కోవూరు : నెల్లూరు పరిధిలోని వెంకటేశ్వరపురం ఫ్లై ఓవర్ (టీ) బ్రిడ్జి కూలింది. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలగడంతో సకాలంలో కోవూరు సిఐ టి వి శ్రీనివాసరావు, ఎస్ఐ రంగనాథ్ గౌడ్, నెల్లూరు ట్రాఫిక్ పోలీసులు సకాలంలో స్పందించి ట్రాఫిక్‌ను నెల్లూరు నుంచి వచ్చే వాహనాలను పొడుగుపాటు వైపు, బుచ్చి నుంచి వచ్చే వాహనాలను, కోవూరు వైపు మళ్లించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

గురుకుల విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి-ఉదయగిరి : గండిపాలెం గురుకుల పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పూర్వ విద్యార్థులు బహుమతులను అందజేశారు. శనివారం మండలంలోని గండిపాలెం గురుకుల పాఠశాలలో 2024 పదో తరగతి ఫలితాల్లో మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పూర్వ విద్యార్థుల సంఘం ఏఏఏజి ఆధ్వర్యంలో మొదటి ర్యాంకు సాధించిన ఎన్.వేణుకు రూ.10వేలు, రెండో బహుమతి బి చైతన్యకు రూ.7500, మూడో బహుమతి ఇద్దరు శివాజీ, హర్షవర్ధన్‌లకు ఒక్కొక్కరికి రూ.5వేల నగదు బహుమతులు, మెమంటోలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రోత్సాహ బహుమతులతో వారికి మంచి భవిష్యత్తు ఉండాలని, మరెన్నో ఉన్నత శిఖరాలు చేరాలని వీరి ఉత్తీర్ణత తరవాత తరగతి వారికి ఆదర్శంగా ఉండేందుకు ఈ ప్రోత్సాహ బహుమతులు అందజేస్తున్నామన్నారు. 550 మార్కులకుపైన సాధించిన మొదటి ఇద్దరికీ ప్రిన్సిపాల్ బ్రదర్ ఒక్కొక్కరికి రూ.5వేలు బహుమతులు మొదటి ర్యాంకు విద్యార్థికి పాఠశాల ఉపాధ్యాయులు రూ.2వేలు ప్రత్యేక బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమానికి రూ.25వేలు అందించిన ఎన్ వి శ్రీధర్‌కు ప్రిన్సిపల్, తల్లిదండ్రులు, ఎఎఎజి బృందం ప్రతేక ధన్యవాదాలు తెలిపారు. ఎఎఎజి సభ్యులు షారన్, సుమన్, కిషన్, గాజులపల్లి సుబ్బారెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ పుష్పరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దర్గాలో ఎంఎల్‌ఎ క్రిష్ణారెడ్డి ప్రార్థనలు

ప్రజాశక్తి-కావలి

ఒంగోలు బస్టాండ్ సమీపంలోని దర్గాలో కావలి ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి శుక్రవారం రాత్రి దర్శించుకున్నారు. దర్గా నిర్వాహకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ముస్లిం సోదరులు తనను కూడా వారి ఇంటి బిడ్డగా ఆదరిస్తున్నారని తెలిపారు. అల్లా ఆశీస్సులు కావలి ప్రజలందరికీ ఉండాలని కావ్య క్రిష్ణారెడ్డి కోరుకున్నారు.

అనుమతులు లేకపోతే చర్యలు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఆక్రమణ స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ప్రభుత్వ భూముల్లో అక్రమ తవ్వకాలకు రెవెన్యూ అనుమతులు తీసుకోని వారిపై చర్యలు తప్పవని తహశీల్దార్ నెహ్రూబాబు హెచ్చరించారు. శనివారం స్థానిక పట్టణంలోని ప్రభుత్వ భూములు ఆక్రమణ హుస్సేన్ కాల్వ కుంట తవ్వకాలపై పత్రికలో వచ్చిన కథనంపై ఆత్మకూరు ఆర్‌డిఒ మధులత ఆదేశాల మేరకు వెంటనే స్పందించిన నెహ్రూబాబు సిబ్బందితో ఆక్రమణ ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా రెవెన్యూ అనుమతులు లేకుండా ప్రభుత్వ భూములలో తవ్వకాలు జరిపిన ఆక్రమణ చేసిన అట్టి వారిపై చర్యలు తప్పవన్నారు. అందులో భాగంగా హుస్సేకుంట కాలువ తొలగింపు ప్రదేశాన్ని సందర్శించి ఆక్రమణపై చర్యలు చేపట్టారు. వెంటనే తొలగించిన కాలువ కట్టను ఏర్పాటు చేయాలని ఇకమీదట ఆక్రమణకు పాల్పడితే సహించేది లేదన్నారు. అనంతరం సీతారామపురం రోడ్డు మార్గం వైపు ఉన్న ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైన ప్రాంతాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించి ఆక్రమ గురైతే అట్టివారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో విఆర్ఒ వెంకటరమణ పాల్గొన్నారు.

వీక్షణం

జిల్లా ఉన్నతాధికారుల బదిలీలు

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో జిల్లాలో అధికారుల బదిలీల పర్వం ప్రారంభమైంది. కలెక్టర్ ఎం.హరినారాయణన్ ను బదిలీ చేసి ఆ స్థానంలో కేరళ రాష్ట్రానికి చెందిన ఒ.ఆనంద్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నూతన కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన వారంలోగా ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్‌కు స్థాన చలనం కలిగిస్తూ రాష్ట్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఎస్‌పి బదిలీ కావడంతో ఖాళీ అయిన ఆ స్థానానికి కర్నూలు జిల్లా ఎస్‌పిగా పనిచేస్తున్న జి.కృష్ణకాంత్‌ను బదిలీ చేసి భర్తీ చేసింది. జిల్లాకు చెందిన ఇద్దరికి మంత్రి పదవులు దక్కడంతో పలు ఉద్యోగ సంఘాలు వారిని కలిసి శాలువాలు కప్పి సత్కరించి ప్రసన్నం చేసుకొనే పనిలో బిజీబిజీగా ఉన్నారు. ఇదిలా ఉంటే కార్పొరేషన్‌లో ఏకంగా కమిషనర్ సంతకాన్ని పోర్జరీ చేసి కోట్లాది రూపాయలను అక్రమంగా సంపాదించుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తడం.. ఆరోపణలకు బలం చేకూరే విధంగా కమిషనర్, ఎస్‌పిని కలిసి ఫిర్యాదు చేయడం చకచకా జరిగిపోయాయి. విచారణ జరుగుతున్న సమయంలో కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్‌ను సైతం రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. కమిషనర్ బదిలీ కావడంతో ఆ స్థానం ఖాళీగా ఉంది. అంతే కాకుండా కార్పొరేషన్‌లో ప్రభుత్వ నియమనిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం భూముల్లో, ఇరిగేషన్ శాఖకు చెందిన భూముల్లో భవన నిర్మాణాలు చేపట్టేందుకు అనువుగా టౌన్‌ప్లానింగ్ అధికారులు అనుమతులు ఇచ్చారని, వాటన్నింటిపై విచారణ చేపట్టాలంటూ ఇన్‌ఛార్జి డిఆర్‌ఒను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ బదిలీలల పర్వంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించే అధికారులు ఈ అవినీతి అక్రమాలపై నిజాయితీగా విచారణ చేపట్టి నిజాన్ని నిగ్గు తెల్చాల్సి ఉంది. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు సీజనల్ వ్యాధులకు గురికాకూడదని వైద్యులు ఎక్కడికక్కడ శిబిరాలు ఏర్పాటు చేసి సూచనలు ఇస్తున్నారు. జిల్లాలో పలుచోట్ల డయేరియా వ్యాధి కలకలం రేపింది. డెంగీ నివారణ వారోత్స వాలను నిర్వహించారు. జిల్లాలో ప్రతిష్టాత్మకంగా జరిగే బారాషాహీద్ దర్గా రొట్టెల పండుగ 17వ తేదీ నుంచి జరుగుతుందని అధికారుల తెలియజేశారు. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ఎంఎల్‌ఎలు, మంత్రులు పర్యటించి సూచనలు ఇస్తున్నారు.

In the Court of the III Addl. District Judge : Nellore
E.P.No. 966 / 2021
Arbitration Case No.360/2020
M/s. **Shriram City Union Finance Ltd.,** Branch Office at Nellore-2, Represented by. its GPA Holder - Award - Holder
Vs
1. Annamayya Fire Protection Company
2. A Aruna
3. Jyothi Chinna Yarraiah - J.Drs
Notice
To,
JDR-1. **Annamayya Fire Protection Company,** Rep. by its Prop: **Ande Venkata Ramanaiah,** D.No.26-1-30, 1st Floor, Gandhi Nagar, 2 nd Line, Nellore, Nellore (Dt).
పై నెంబరున అవార్డు హోల్డర్ జప్తు కాబడిన 1వ జె.డి.ఆర్. తాలూకు స్థిరాస్తిని వేలంకు కోరినందున, సదరు ఇ.పి.లో మీకు సేల్ (ఆర్డర్ 21 రూల్ 66) నోటీసు నిమిత్తం **తే18-07-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
వి.జయరామారావు, బి.ఎ., బి.ఎల్.,
అవార్డు హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the III Addl. District Judge : Nellore
E.P.No. 677 / 2020
Arbitration Case No.182/2019
M/s. **Shriram City Union Finance Ltd.,** Branch Office at Nellore-2, Represented by. its GPA Holder - Award - Holder
Vs
1. Sai Constructions Rep by its Managing Partner **V.Subbanaidu**
2. V.Subbanaidu
3. V.Annapurna
4. A. Parameswara Rao - J.Drs
Notice
To,
JDR-4. **A.Parameswara Rao,** S/o **Venkateswarlu,** D.No.26-3-2079/A, 8th Street, Vedayapalem, Nellore, Nellore (Dt).
పై నెంబరున అవార్డు హోల్డర్ జప్తు కాబడిన 4వ జె.డి.ఆర్. తాలూకు స్థిరాస్తిని వేలంకు కోరినందున, సదరు ఇ.పి.లో మీకు సేల్ (ఆర్డర్ 21 రూల్ 66) నోటీసు నిమిత్తం **తే29-07-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
వి.జయరామారావు, బి.ఎ., బి.ఎల్.,
అవార్డు హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

IN THE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE, NELLORE
E.P.No.76/2020
O.S.No.276/2017
Paleti Venkata Raghava Reddy S/o Rami Reddy Vs **- D.H.R/Plaintiff**
Vemuluru Lakshmi Parimala W/o Madhusudhana Rao - J.D.R/Defendant
వేలం ప్రకటన
పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు జె.డి.ఆర్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని **తే02.08.2024దిన ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపల** పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.
SCHEDULE
Nellore District Registration - Nellore Sub-Registration - SPSR Nellore District - Nellore Bit-1, Kothuru Panchayath - Sy.No.89- Plot Bearing No.59 - An extent of 15 ankanams 28 Sq.ft., of site having RCC building an extent of 13 ankanams in ground floor and an extent of 10 ankanams of ACC slab house in 1st floor within the following boundaries. **East** : Site of Mallam Chiranjeevi, **South** : Site of Mallam Chiranjeevi, **West** : Road, **North** : Site of Cheyanuru Suhasini. Joint half share of the respondent / defendant over the above referred property.
D.H.R Value of Rs.7,00,000/-
Amin Value of Rs. 15,00,000/-
P.ఉమామహేశ్వర్, B.Com., B.L.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు

In The Court of The 1st Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 628 / 2018
M/s. Corporation Bank, Muthukur Branch, Rep.by its **Assistant Branch Manager,** Muthukur, SPSR Nellore District. - Plaintiff
Vs
Gaddam Hari Narayana Reddy - Defendant
Notice to Defendant
Gaddam Hari Narayana Reddy, S/o **Ankireddy,** residing at Narikellapalli Village, Muthukuru Mandal, SPSR Nellore District.
పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టు లో బ్యాంక్‌లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే24-07-2024** దిన వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
దామిశెట్టి సుభాషిణి, M.A., L.L.M., P.hd.,
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.

In The Court of The 1st Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 945 / 2022
M/s. Bank of Baroda, Branch office at Venkatachalam, Rep.by its **Senior Branch Manager,** Venkatachalam, SPSR Nellore District. - Plaintiff
Vs
Bheemireddy Sujal Kumar Reddy - Defendant
Notice to Defendant
Bheemireddy Sujal Kumar Reddy, S/o **B.Sesha Reddy,** D.No.1-124a, Mahalakshmipuram, Thotapalli Gudur, Nellore.
పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టు లో బ్యాంక్‌లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే13-08-2024** దిన వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
దామిశెట్టి సుభాషిణి, M.A., L.L.M., P.hd.,
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.

In The Court of The 1st Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 455 / 2023
M/s. Canara Bank, (e-syndicate Bank) Rep.by its **Branch Manager,** Aditya Nagar Branch, Nellore City - Plaintiff
Vs
1. Jangili Lakshmi Rajendra
2. Chandaluru Mahesh - Defendants
Notice to 1st Defendant
Jangili Lakshmi Rajendra, S/o **Venkata Sheshaiah,** R/o D.No: 28-2-552, Jakkir Hussain Nagar, Nellore City, SPSR Nellore District.
పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టు లో బ్యాంక్‌లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే09-08-2024** దిన వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
పి.చందన, B.Com., B.L.,
ఎం.ఉపేంద్ర, B.A., B.L.,
వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.